# సూర్య
దినపత్రిక
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 28 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 14


## భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం



2 లో

# ఆటవీశాఖ అధికారులపై దాడి



### ఇద్దరు అధికారులకు తీవ్ర గాయాలు

తాడ్వాయి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని దామెరవాయి లో అటవి శాఖ అధికారులపై దాడి చేసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిసిన వివరాల ప్రకారం దామెరవాయి ఏరియాలో రిజర్వ్ ఫారెస్ట్ డామేజ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు తాడ్వాయి,కాటాపూర్ మధ్యలో జెసిబికి అడ్డంగా అటవీశాఖ అధికారులు అడ్డం తిరిగి జేసీబీని కార్యాలయానికి తరలిస్తుండగా రాత్రి 12 గంటల ప్రాంతంలో జీసీబీ ఓనర్ గంట సూరజ్ రెడ్డి,మరో ఇద్దరు కలిసి ఇనుప రాడ్ లతో దాడిచేయగా ఎఫ్ఎస్ఓ వినోద్,ఎఫ్ బిఓ శరత్ చంద్రలకు,సుమన్లకు తీవ్ర గాయాలయ్యాయి.అటవీశాఖ జీపును లైట్లు పగలగొట్టి మొబైల్ ఫోన్ ధ్వంసం చేశారు.ఈ సమాచారాన్ని వెంటనే అటవీ శాఖ ఉన్నత అధికారులకు తెలియడంతో వెంటనే వారిని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు







అటవీ శాఖ అధికారుల పై దాడి చేసిన వారిని

## ఉపేక్షించబోము

- అటవీ సిబ్బంది ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- దాడి చేసిన వారి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటాం
- అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- దాడిలో తీవ్రంగా గాయపడిన అటవీశాఖ అధికారులను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ

2 లో



విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే

## చట్టా రిత్యా చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

5 లో

## ఘనంగా ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం 68 వ వార్షిక సభ

- లాభాల బాటలో పయనిస్తున్న సహకార సంఘం
- ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి



2 లో



## కడియం శ్రీహరి పెద్ద అవినీతి తిమింగలం

- బీఆర్ఎస్ కు డిపాజిట్ దక్కదనడం హాస్యాస్పదం
- మతి భ్రమించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం
- అభివృద్ధిలో నియోజకవర్గం 4 వ స్థానంలో ఉంది
- బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

2 లో

## ఏసిబి దాడులు

14వేలు లంచం తీసుకుంటుండగా ఈఈ, టెక్నికల్ అసిస్టెంట్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు 2లో..



## కూరగాయల రారాజు మల్లారెడ్డి...!

25 ఎకరాల్లో కూరగాయల సాగు

7 లో



# కడియం శ్రీహరి పెద్ద అవినీతి తిమింగలం

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 27,మేజర్ న్యూస్(సూర్య): ఎన్నికలు రావని ఒకవేళ వస్తే బీఆర్ ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ఉపముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు 2004 నుండి 2014 వరకు కడియం శ్రీహరి ని రాజకీయ సమాధి చేశారని ఎద్దేవా చేశారు .కేసీఆర్ పుణ్యమా అంటూ 10 సంవత్సరాలు తెల్లారి లేస్తే కేసీఆర్ పక్కనే ఉన్న కడియం కళ్ళున్న కాబోదిలా అభివృద్ధి జరగలేదనడం సిగ్గుచేటన్నారు. తన హయాంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి లో 4 వ స్థానంలో ఉందని ఆనాడే ఇంగ్లిష్ పత్రికలో వచ్చిందన్నారు.నియోజకవర్గంలో 7 రిజర్వాయర్లతో సంవత్సరానికి 3 పంటలు పండించే విధంగా అభివృద్ధి జరిగిందన్నారు.చెక్ డ్యాం లు కట్టి భూగర్భ జలాలు పెంచుకున్నామనిమిషన్ కాకతీయ ద్వారా చెరువులు మరమ్మతులు చేసి సాగు నీరు నింపుకున్నామని తెలిపారు.దేవాదులకు ద్రోహం చేసింది కడియం శ్రీహరి అని ఆనాడు సోనియా గాంధీకి , వైయస్ కు వ్యతిరేకంగా నీళ్ల విడుదల చేయొద్దని తాళం చెవిని రిజర్వాయర్లో పడేసిన ద్రోహి కడియమన్నారు. 15 ఆగస్టు 2023 న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయకుండా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కాకుండా అడ్డుపడిన ద్రోహి అని అన్నారు. కడియం శ్రీహరి కట్ల పాము లాంటివాడని తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వాడని కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యేగా గెలిపించారని పేర్కొన్నారు. గ్రామగ్రామాన కరుడుగట్టిన బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు కసిమీద ఉన్నారని కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయాలని సవాల్ విసిరారు.రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కో- ఏడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎందుకు తేలేదని ప్రశ్నించారు.ఆనాడు తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట తో పోటీ పడ్డ ఘనపురం బీఆర్ ఎస్ పార్టీ శ్రేణుల కష్టంతో ఎమ్మెలేగా గెలిచి బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదనడం సిగుచేటన్నారు.మొన్నటికి మొన్న డివిజన్ బెంచ్, కోర్టులకు వెళ్తానని ఇప్పుడు ఉప ఎన్నికలు వస్తె ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని అనడం విడ్డురంగా ఉందన్నారు.కేసీఆర్ ఏ ఎమ్మెల్యే ఇంటికెళ్ళి కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీలో చేరమని అడగలేదని ప్రభుత్వం పడిపోయి సీఎం పదవి పోతుందనే భయంతోరేవంత్ రెడ్డి కడియం ఇంటికి వచ్చి కండువా కప్పిండని విమర్శించారు.స్పీకర్ రేవంత్ రెడ్డి మాటలకు విలువిస్తాడో రాజ్యాంగానికి విలువిస్తాడో 15 రోజులలో తేలనుందన్నారు.కెసిఆర్ కుటుంబానిది అవినీతి పాలన ఐతే అందులో10 యేండ్లు పక్కనే ఉన్న కడియం శ్రీహరి వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్కాపూర్ రిర్వాయర్ విషయంలో కాంట్రాక్టర్ వద్ద 6 కోట్ల కమిషన్ తీసుకున్న అవినీతి తిమింగలం కడియమని అరోపించారు.ఎమ్మెల్యేగా గెలిచి 9 నెలలు గడిచిన అభివృద్ధి కొరకు ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదని విమర్శించారు. అటు ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడులను మోసం చేసి కేసీఆర్ సంకన చేరి బీఆర్ ఎస్ పార్టీ గుర్తుమీద గెలిచి కాంగ్రెస్ లో చేరిన అవకాశ వాది కడియమని మండిపడ్డారు. ఎన్నికలు వస్తె అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ ఎస్ శ్రేణులు కడియం ను ఓడించడమే ధ్యేయంగా ఉన్నారనిఉపఎన్నికలు రావాలంటే కడియం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి,మాజీ కుడా డైరెక్టర్ఆకుల కుమార్, మాజీ జడ్పిటిసి చాడా సరితా, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,పట్టణాధ్యక్షుడు మునిగెల రాజు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి,సోషల్ మీడియా మండల కోఆర్డీనేటర్ ఇంద్రాల రంజిత్,జిల్లా నాయకులు కనకం గణేష్,కుంభం కుమార స్వామి, గుర్రం ఏసుబాబు,శంకర్,చిట్టి బాబు,ఒగ్గు రాజుయూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్,గాదె రాజు,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అధికారుల పై దాడి చేసిని వారిని

# ఉపేక్షించబోము



సూర్య బ్యూరో, సెప్టెంబర్ 27: అటవీ సంపద పరి రక్షణే ధ్యేయంగా సైనికుల్లా పోరాడు తున్న అటవీ అధికారులు, సిబ్బందిని ఇబ్బందులకు గురి చేసే వారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని అటవీ , పర్యావరణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ గంగారం సెక్షన్ పరిధిలోని దామ రవాయి బీట్ 2 లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడి లో గాయపడి గార్డియన్ హాస్పి టల్ లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర లను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. చికిత్స పొందుతున్న వార్డులోకి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితు లను డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జూదవ్ మంత్రి సురేఖ కు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. వారు పూర్తిగా కోలుకునే దాకా పరిస్థితి ని నిరంతరం సమీక్షించాలని డిఎఫ్ఓ ను మంత్రి సురేఖ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అడవుల పరి రక్షణే ధ్యేయంగా శ్రమిస్తున్న అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. అటవీ అధికారుల పై జరుగుతున్న దాడులు వారు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు పై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని చెప్పారు. చేపట్టాల్సిన సంస్కరణల పై సీఎం రేవంత్ రెడ్డి, అటవీ శాఖ ఉన్నాతాధికా రులతో చర్చిస్తామని మంత్రి తెలిపారు. అటవీ అధికారుల పై దాడికి తెగబడిన వారి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ఏసిబి దాడులు

## 14వేలు లంచం తీసుకుంటుండగా

## ఈఈ, టెక్నికల్ అసిస్టెంట్‌ను

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

జనగామ అర్బన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ : 14 వేలు లంచం తీసుకుంటుండగా ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ ను శుక్రవారం ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడు సత్యపాల్ రెడ్డి వద్ద పెట్రోల్ బంక్ ఎన్ఓసి కోసం డబ్బులు సదరు అధికారులు డిమాండ్ చేశారు. బాధితుడు సత్యపాల్రెడ్డి ఏసిబి అధికారులను ఆశ్రయించగా శుక్రవారం ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ బాధితుని నుండి లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



## భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

హనుమకొండ సెప్టెంబర్ , 27, మేజర్ న్యూస్: వరంగల్ లోని శ్రీ భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఈవో శేషుభారతి ఈ మేరకు ఆహ్వాన పత్రిక ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, వేం నరేందర్ రెడ్డి లకు శ్రీ భద్రకాళీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని అందచేసి ఉత్సవాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం 68 వ వార్షిక సభ

భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ : ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం 68వ వార్షిక మహాసభ ఫార్ బాయిల్ రైస్ మిల్ కాటన్ జిన్నింగ్ ప్లాంట్ వద్ద నిర్వహించడం జరిగింది పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 2023-24 వార్షిక నివేదికను సంఘ సభ్యుల ముందు వివరించడం జరిగింది.ఈ సంవత్సరం 707.27 లక్షల నికర లాభం గడించామని 7641 మంది సభ్యులచే సంఘం నడుస్తుందని 132 మంది ఉద్యోగస్తులు సంఘంలో పనిచేయుచున్నారని వివరించారు.ఖరీఫ్ సీజన్కు గాను రైతులకు వారు పండించేటువంటి సన్నపు వడ్లపైన క్వింటాకు 200 రూపాయల బోనస్ ను అందించనున్నట్లు అదేవిధంగా దొడ్డు రకాలకు క్వింటాకు 100 రూపాయలు బోనస్ ను అందించడం జరుగుతుందని అధ్యక్షుడు పేర్కొన్నారు.సహకార సంఘం యొక్క లెక్కలను రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖ ఆడిటర్లు ఆడిట్ చేయడం జరుగుతుందని 2024-25 కు సహకార శాఖ ఆడిటర్లచే లేదా చార్టెడ్ అకౌంటెంట్ చేత ఆడిట్ చేయించుకొనుటకు కార్యవర్గము అధికారం ఇవ్వడం జరిగింది.సభ్యుల యొక్క పంట అప్పుల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి పంట అప్పులు ఇచ్చుటకు కార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది.2022- 23 సంవత్సరంలో సంక్షేమ పథకాలకు రిజర్వ్ చేసిన నిధి సరిపోకపోవడంతో 2023-24 లాభాల నుండి ఏకే విశ్వనాథరెడ్డి వృద్ధాప్య



పెన్షన్ స్కీమ్ కొరకు1,00,00,000.రూపాయలను కేటాయించడం జరిగింది. సంఘ సభ్యులకు జనతా ప్రమాద బీమా గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రీమియం 5,37,069.ఇఫ్కో టోక్యో కు సంఘ సొంత నిదుల నుండిచెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘ సీనియర్ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ఏకే విశ్వనాథరెడ్డి వృద్ధాప్య పెన్షన్ ఏప్రిల్ 2019 నుండి అమలు పరుస్తూ సంఘ సీనియర్ సభ్యులకు 35 సంవత్సరాలు సభ్యులుగా ఉండి 65 సంవత్సరాలు పైబడిన వారికి రూపాయలు 800 ఇవ్వడం జరుగుతుంది ఇట్టి పథకానికి 200 రూపాయల అదనంగా చేర్చి 1000 రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు.బైలాను మార్పు చేయడం జరిగింది గతబైలా ప్రకారం ఎన్నికల సమయంలో నామినేషన్ ప్రక్రియ నుండి 14 రోజుల వరకు ఎన్నిక పూర్తి అవ్వడం జరిగింది.కొత్త బైలా ప్రకారం నామినేషన్ తేదీ నుండి తొమ్మిది రోజులలో విత్ డ్రా నుండి ఏడు రోజులలోపు పూర్తిచేయాలని కొత్త తీర్మానం చేయడం జరిగింది.



# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి



### సంబంధిత శాఖ అధికారులందరు సమన్వయము తో పని చేయాలి

### ఎలాంటి ఇబ్బందులు,అవకతవకలు తలెత్తకూడదు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: జిల్లా లో ఖరీఫ్ పంట కి సంబందించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో,మిల్లర్ల తో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ ఖరీఫ్ కి గాను 65,989 ఎకరాల లో సన్న రకం, 1,37,406 ఎకరాలలో దొడ్డు రకం వరి ధాన్యం సాగు జరిగిందని తెలిపారు. మొత్తం 2,05,109 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకై వచ్చే అంచనా ఉన్నందున ఇందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కోసం జిల్లా లో ఐకేపీ 94, పిఎసిఎస్ 84, ఇతర 2 మొత్తం 180 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరగా కేంద్రాలు అన్నీ ప్రారంభం కావాలన్నారు. అన్నీ కేంద్రాలలో టార్పాలిన్, గన్ని బాగ్స్, తేమ కొలిచే యంత్రాలు తదితర సామాగ్రి సరిపడే విధంగా ఉండాలన్నారు. ఏ కేంద్రానికి ఎప్పుడు తమ ధాన్యం తీసుక రావాలో రైతులకు స్పష్టంగా తెలిసే విధంగా వ్యవసాయ అధికారులు టోకెన్స్ జారీ చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేయాలన్నారు. మార్కెట్ యార్డ్ లో కూడ ఎలాంటి సమస్య తలేత్తకుండా మార్కెటింగ్ అధికారులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రతీ కేంద్రం వద్ద డాక్యుమెంటేషన్ సరిగ్గా నిర్వహిస్తూ రికార్డ్ లను పక్కగా నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు కో ఆర్డినేషన్ తో పని చేసి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. సమావేశం లో డి. ఆర్. డి. ఓ పీడీ వసంత, జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## బస్తి దవఖానను ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా ఉప వైద్య అధికారిని డాక్టర్ ప్రమీల రావు



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్(సూర్య): యూపీ హెచ్ఎస్సి ని మరియు బస్తి దావకానను పరిశీలించి రికారడ్స్ రిజిస్టర్స్ అటెండెన్స్ ను పరిశీలించి సమయపాలన పాటించాలని లేకుంటే తగు చర్యలు తీసుకుంటానని వ్యాక్సిన్ ను పరిశీలించి కోల్ చైన్ మెయింటైన్ చేయాలని ఫార్మసిస్టుకు సూచించడం జరిగింది అలాగే డ్రగ్స్ స్టోర్ ను పరిశీలించి మందులను ఎప్పటికప్పటికీ తెప్పించుకొని ఉంచాలని ఎమర్జెన్సీ డ్రగ్స్ అన్ని అందుబాటులో ఉండాలని తెలిపినారు అలాగే స్టాఫ్ అందరికీ ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు మందులను ఇవ్వాలని సూచించారు అలాగే బస్తీ దవ కాన ను పరిశీలించి ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచాలని ఇక్కడికి వచ్చే బాధితులకు తేలుకాటు పాము కాటు టీటీలు అన్ని ఇంజక్షన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపినారు అలాగే డాక్టర్కు తగు సలహాలు సూచనలు ఇచ్చినారు అలాగే దీర్ఘకాలిక వ్యాధులైన టిబి మరియు లెప్రసీ కి కూడా మందులను అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ గీతా సూపర్వైజర్ పుష్పలీల ఫార్మసిస్ట్ సృజన మరియు డాక్టర్ శివ స్టాఫ్ నర్స్ భవాని స్వర్ణ ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్ డీఈవో శారద వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత



గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల మృతి చెందిన ఆంధ్రజ్యోతి మాజీ రిపోర్టర్ మేకల దాస్ కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని పంపగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని రాజు కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో మాదాసి రాంబాబు ,పొగాకు కిష్టన్న ,పొగాకు బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ పొగాకు కుమారస్వామి, దొనికల రాములు, కొమురయ్య పొగాకు కుమార స్వామి, రాగిరి రాజేందర్ ,మేకల బాబు కురిమిల్ల వేణు, తిక్క పోశయ్య ,చిన్నగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తినగర్‌లో పర్యటించిన కార్పొరేటర్

### కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్

గీసుగొండ 27 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ లో నీటి సరఫరా,పారిశుధ్య పనులు స్థానిక సమస్యల కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా,పారిశుధ్యం ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలిపితే పరిష్కరిస్తమని అన్నారు.అనంతరం మున్సిపల్ జేసిబి, డోజర్ యంత్రాల సహాయంతో రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన తుమ్మ చెట్లు తొలిగించి,రోడ్లపై పేరుకుపోయిన చెత్త,మట్టిని తొలగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోరుకంటి.లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శిమెండు.కమలాకర్,ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, చేరాలు,రాజు ,తోట. శివకుమార్ ,స్థానిక బీ.అర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రావణ్,శానిటేషన్ జవాన్ రాజేష్



,శానిటేషన్ సిబ్బంది,వాటర్ లైన్ మెన్లు బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు

# స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

### పోలీస్ కార్యాలయంలో ఘనంగా

### కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్27,మేజర్ న్యూస్(సూర్య): స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు.ఈకార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్పి విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు,ఆర్ ఐ లు



అనిల్, నాగేశ్వర్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

# కొండాలక్ష్మణ్ బాపూజి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్27మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు , బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా





లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి బిసి సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆటస్థలం లో జోనల్ స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు ఎక్స్ ఎస్.జి.ఎఫ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పాక శ్రీనివాస్ అధ్యక్షతన ప్రారంభించారు.సంగెం,గీసుగొండ మండలాలకు చెందిన బాలబాలికలు ఈ పోటీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం పట్టాభిహాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.క్రీడలు మానసికఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో శ్రీనివాసు,శ్రీధర్ ,రవీందర్ ,హేమలత,రతన్ సింగ్ రాథోడ్, ముఖర్జీ ,స్వరూప, రాజన్న, పిఈటి,పిడి లు పాల్గొన్నారు.

## నెల్లికుదురు ఎంఈఓగా రాందాస్



నెల్లికుదురు సెప్టెంబరు 27, మేజర్ న్యూస్ (సూర్య): మండలనూతన ఎంఈఓగారాందాస్ భాద్యతలు స్వీకరించారు. ఆయనప్రస్తుతం ఆలేరు హై స్కూల్ హెడ్మాస్టర్ గా భాద్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో 4 నుండి 5మండలాల కు ఒక ఎంఈఓభాద్యతలు నిర్వహిస్తుండడంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కష్టమయ్యేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విద్యా శాఖను బలోపేతం చేయడంలోభాగంగా అన్ని మండలాలకు ఎంఈఓ ను కేటాయించారు.ఈ సందర్భంగాటి. టి.ఎఫ్,డిటిఎఫ్,యుటిఎఫ్,పి ఆర్ టి యుఉపాధ్యాయ సంఘాలఅధ్యక్ష కార్యదర్శులు, నాయకులు ఎంఈఓ ను కలిసిశాలువా కప్పి అభినందనలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

### హక్కుల కోసం మంత్రి పదవిని వదిలివేసిన గొప్ప వ్యక్తి

## కొండా లక్ష్మణ్ బాపూజీ

### పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్



నర్సంపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):బడుగు బలహీనవర్గాల హక్కుల రక్షణ కోసం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ అన్నారు. సంఘ కార్యాలయంలో బాపూజీ 109 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కులాల కోసం కాకుండా తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం మంత్రి పదవిని వదిలివేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో సంఘ ప్రధానకార్యదర్శి కూచన శ్రీనివాసరావు ,కోశాధికారి శ్రీరాములశంకరయ్య, ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, కూచన రవిందర్, పెండెం వెంకటేశ్వర్లు, గాజుల సాంబయ్య ,సలహాదారులు గడ్డం రాజేందర్,శ్రీరాముల కోటేశ్వర్ , పర్శ శ్రీధర్, గాజుల రాము కోడూరి రవి, పెండెం శివానంద్, కందగట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది బతుకమ్మ పండుగ డేట్స్ ఇవే



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ఆడబిడ్డలు సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు.

### రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ విజయేందర్ మృతి



తొర్రూరు సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య): తొర్రూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విజయేందర్ వరంగల్ జిల్లా మామునూరు శివారులో శుక్రవారం రాత్రి పల్సర్ బండిపై వెళుతూ టాక్టర్ వాహనం ఢీకొన గా గాయల తో ఉన్న విజయెంద ర్ ను వరంగల్ హాసిట్ గా తర లించినారు. తోరూర్ పోలీస్ స్టేషన్ నుండి రాత్రి 12 గంటల ప్రాంతంలో వరంగల్ కు టూ వీలర్ పై వెళ్తున్న కానిస్టేబుల్ విజయెందర్.మామునూరు చెరువు కట్ట దగ్గర శుక్రవారం రాత్రి 01:10 .నిమిషాలకు ఆగి ఉన్న ట్రాక్టర్. గాని అక్కడ మరో పల్సర్ బండి ఉంది దాన్ని గాని ఢీకొన గా పరిస్థితి విషమంగా ఉన్న కానిస్టేబుల్ యుగంధర్ ను మామునూరు పోలీసులు మెడికవర్ హాస్పిటల్ కు తరలించి ట్రీట్మెంట్ అందిస్తుండగా తుది శ్వాస విడిచి నట్లు డాక్టర్లు తెలిపినారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు శుక్రవారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె.అమర లింగేశ్వరరావు, గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చిదురాల వసంతరావు, ఓలం రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభు కిరణ్, కోశాధికారి రమేష్,ఆకాష్‌తో పాటు పలువురు వ్యాపారస్తులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ శ్రీదేవి



కాటారం, సెప్టెంబర్ 27, మేజర్ సూర్య న్యూస్ : కాటారం మండల విద్యాధికారిగా శ్రీదేవి బాధ్యతలను స్వీకరించారు. ఎన్నో ఏండ్లుగా ఇన్చార్జి పాలనలో ఉన్న విద్యాధికారి పోస్టుకు నూతనంగా ఎం ఈ ఓ ల నియమించడంతో ఇన్చార్జి పాలనకు ఫుల్ స్టాప్ పడింది. తెలం గాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులను నియామకాలు చేపట్టింది. అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మండల విద్యాధికారిగా ఐ శ్రీదేవి నియమితులయ్యారు. కాగా శుక్రవారం శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవిని మండల పిఆర్టియు టీఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు ఏ రవీందర్, ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్ సురేష్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కాటారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థపరుడు, నిజాయితీపరుడు



## ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజికి గొప్ప చరిత్ర ఉందని నిస్వార్ధపరుడు నిజాయితీపరుడని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంగాల నాయకులతో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1952లో తొలిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికై సుమారు ఐదు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల మనోభాలకు అనుగుణంగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1969లో మంత్రి పదవిని తృణ పాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త అని తెలంగాణ ఉద్య మాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులు అవసరం లేదని మంత్రి పదవిని కూడా లెక్కచేయకుండా నిస్వార్థంగా రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కృషి చేసిన గొప్ప మహ నీయుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని తెలిపారు. మహనీయుని జయం తిని అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమం త్రికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని ఆదర్శంగా తీసుకుని ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో సైంటిస్టులు, కలెక్టర్లు, ఎస్పీలు ఉపాధ్యాయులు, సాఫ్ట్ వేర్ ఇంజనీరులు, ప్రజాసేవకులుగాను, లాయర్లు కావాలని ఆకాంక్షించారు. ఈ నియోజకవర్గ ప్రజలు నాకు శాసనసభ్యునిగా అవకాశం ఇచ్చారని, పేదవాని కష్టాలను పరిష్కరిం చేందుకు మీ సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అవినీతికి, అక్రమాలకు, గుండాయి జానికి తావు లేకుండా నియోజకవర్గ ప్రజలను కాపాడే విధంగా మీరు ఇచ్చిన గౌరవాన్ని పెంచుకునే విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి



నిరంతర కృషి చేస్తానని ప్రజల సహకారంతో అభివృద్ధిని ముందుకు నడిపిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఆయన పాత్ర చాలా కీలకమని, స్వయంపాలన కోసం చేసిన ఆయన చేసిన పోరాటాలు చారిత్రాత్మక మైనవని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుని ఆశయాలు తరతరాలకు ఆదర్శమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శైలజ, డిపిఆర్వో శ్రీనివాస్, అన్నిశాఖల జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విది నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టా రిత్యా చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతిని సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్ప వని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం దామరు వాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం అమాను షమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారని, దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అర్హత కలిగిన దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేస్తాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:అర్హత కలిగిన దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళు అందిస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పి కార్యాలయంలో దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అలిమ్ కో కంపెనీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని దివ్యాంగుల రిజిస్ట్రేషన్ విధా నాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వయో వృద్ధుల వారోత్స వాల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. గత ప్రభు త్వంలో పెట్టిన నిబంధనల ప్రకారం కొంత మేర మాత్రమే దివ్యాం గులకు బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు ఇవ్వడం జరిగిందని ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్



రాహుల్ శర్మ మాట్లాడుతూప్రభుత్వం, అలీమ్ కో సంయుక్తంగా దివ్యాంగులకు ఉపకరణాల క్యాంపు నిర్వహిస్తుందని అన్నారు. అర్హులైన దివ్యాంగులు క్యాంపును సద్వినియోగం చేసుకొని రిజిస్ట్రేషన్ పొందిన తర్వాత రెండు నెలల్లో మరో క్యాంపులు నిర్వహించి సహాయ ఉపకరణాలు, బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో లేని దివ్యాంగులు శనివారం చిట్యాల మండల కేంద్రంలో జరిగే క్యాంపుకు హాజరుకావొచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీఓ అవంతి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ,అటవీ భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య:అటవీ, రెవెన్యూ భూములు మధ్య నెలకొన్న భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ, రెవెన్యూ భూ సమస్యలపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కాటారం మండలం పోచంపల్లిలోని సర్వే నంబర్ 1లో 660 ఎకరాల భూ సమస్య ఉందని, పరిష్కరించడానికి కాటారం సబ్ కలెక్టర్, అటవీశాఖ అధికారులు సంయుక్త పరిశీలన చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న రెవెన్యూ, అటవీ సమస్యలు పరిష్కారానికి గెజిట్ ప్రకారం పక్కా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్లు, ఎఫ్ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రహంతో రోడ్డెక్కిన అన్నదాతలు

### నడికూడ బస్టాండ్ కూడలి వద్ద అన్నదాతల ధర్నా

### రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రైతుబంధు నిధులు విడుదల చేయాలి

### మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అన్నదాతలు

పరకాల రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: కడుపు కాలి రెండు లక్షలు రుణమాఫీ కాక ప్రభుత్వా నిర్లక్ష్యాన్ని ఏమి చేయని దీన వ్యవస్థలో ఆగ్రహంతో అన్నదాతలు రోడ్డు ఎక్కిన సంఘటన నడి కూడ లో చోటు చేసుకుంది. శుక్రవారం నడి కూడ మండలం చర్లపల్లి గ్రామ అన్నదాతలు రెండు లక్షల రుణమాఫీ కాకపోవడంతో





వర్షాకాలం వరి పంటకు ఒక ఎకరాకు 7500 రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంతో నడికుడ బస్టాండ్ కూడలి వద్ద గ్రామానికి చెందిన అన్నదాతలు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేస్తూ వర్షాకాలం పంట రైతుబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నడి కూడా తహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని తహసిల్దార్ నాగరాజు ద్వారా ప్రభుత్వానికి తెలియపరచాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్): స్వయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జ్యోతి ప్రజలను చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సిహెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం జిల్లా అధ్యక్షులు డిపి జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ కృషి భావి తరాలకు నిత్య స్ఫూర్తి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

### కలెక్టరేట్ లో ఘనంగా జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవ కార్యక్రమం

జనగామ అర్బన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: బాపూజీ కృషి భావి తరాలకు నిత్య స్పూర్తి అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ మనకెంతో ఆదర్శం అన్నారు .చేనేత ఉత్పత్తుల క్రయ,విక్రయాల కోసం మొట్టమొదట గా సహకార సంఘాలను కొండా లక్ష్మణ్ బాపూజీ ఏర్పాటు చేశారని చెప్పారు.స్వదేశీ వస్త్రాల ప్రాముఖ్యత ను తెలియజేస్తూ చేనేత సంఘాలను బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా కూడా నిరంతరం ప్రజాసేవ కోసం తపించిన బాపూజీ ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలన్నారు. బాపూజీ చరిత్ర భావితరాల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా సంబంధిత పుస్తకాలను మన జిల్లా గ్రంథాలయం లో అందుబాటులో



పెడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రవీందర్, వివిధ శాఖల కు చెందిన అధికారులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం పని చేయడం గర్వకారణం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:దేశం కోసం పని చేయడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన అగ్నిపత్ స్కీం ద్వారా అగ్ని వీర్ వాయు కార్యక్రమం గురించి విద్యార్థులకు, యువతి యువకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం పనిచేయడం చాలా గర్వకారణమైన విషయమని జిల్లా నుండి ఆర్మీ, నేవీ, ఏవియేషన్ లో చేరి దేశానికి సేవ చేయాలని తద్వారా తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.17 నుండి 21 సంవత్సరాల లోపు యువత అగ్నిపత్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించడానికి హైదరాబాద్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు క్లుప్తంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి, యువత దేశ సేవకు ముందుకు అడుగు వేయడానికి చక్కని సమయమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక




సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఉపాధి కల్పన అధికారి శ్యామల, అగ్నిపత్ శిక్షకులు సందీప్, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

### పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తేవాలి

### తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి

కాజీపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) 34 వ జాతీయ సబ్ జూనియర్ ఖో ఖో శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి బహుమతులు అందజేసారు, ఈ కార్యక్రమంలో స్పోరట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ డిప్యూటీ డైరక్టర్ చంద్రారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఖో ఖో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకంక్షించారు.

## ఎఫ్ఐఆర్ ల నమోదు, కేసులలో నేర దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలి



గోవిందరావుపేట, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య): నేర దర్యాప్తులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశించారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ములుగు జిల్లా పస్రా పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా. శబరిష్ తనిఖీ చేసారు. స్టేషన్ లోని రికారడ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రినిని తనిఖీ చేసి సిబ్బంది కవాతు నైపుణ్యాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం చేకూరుతుంది అనే నమ్మకం కలిగే విధంగా నిష్పాక్షపాతంగా పని చేయాలనీ నేర పరిశోధనలో దర్యాప్తు అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామ పోలీసు అధికారి గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియచేయాలని, విధులలో

### ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

### డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి

### విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

### దసరా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ జిల్లా శబరిష్

నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షనతో ఉద్యోగం చేయాలనీ తెలియచేసారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి మహేష్ బి గితే, ములుగు డిఎస్పి రవీందర్, సిఐ పస్రా రవీందర్, ఎస్సై కమలాకర్, ప్రొబేషనరీ ఎస్ఐ బుట్టి చంద్రశేఖర్, నరేష్ బుస్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కూరగాయల రారాజు మల్లారెడ్డి...!



25 ఎకరాల్లో కూరగాయల సాగు

తీగ జాతి కాకరకాయ, బీరకాయ, టమాట పంటల సాగు పై ఆసక్తి

సేంద్రియ పద్ధతిలో కూరగాయల పంటల సాగు

మార్కెట్లకు టన్నుల కొద్దీ కూరగాయల తరలింపు

పలువురు కూలీలకు ఉపాధి

లాభాలను గడిస్తున్న అమీనాబాద్ గ్రామ రైతు ఎర్ర మల్లారెడ్డి

చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): కూరగాయలను పండిస్తూ... లాభాలను గడిస్తూ... రారాజుగా మారాడు... చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన రైతు ఎర్ర మల్లారెడ్డి. ఇదే గ్రామానికి చెందిన ఎర్ర మల్లారెడ్డి 1996వ సంవత్సరంలో అమీనాబాద్ గ్రామాన్ని వదిలి వ్యాపార నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లి స్థిరపడ్డాడు. అక్కడ పాల డైరీ, కిరాణం షాపు నడుపుకుంటూ బిల్డర్ పనులను కూడా చేపట్టేవాడు. అంతేకాక వ్యాపార రంగంలో రాణిస్తున్నాడు. వచ్చిన ఆదాయంతో తన స్వగ్రామమైన అమీనాబాద్ లో అప్పుడు కొంత ఇప్పుడు కొంత మొత్తం 30 ఎకరాల వరకు భూమిని కొనుగోలు చేశాడు. కొనుగోలు చేసిన భూమిని గ్రామానికి చెందిన కొందరు రైతులకు కౌలుకు ఇచ్చాడు. కరోనా సమయంలో లాక్ డౌన్ ఉండడంతో హైదరాబాద్ నుండి తిరిగి అమీనాబాద్ గ్రామానికి చేరుకున్నాడు. తన భూమిని రైతులకు కౌలుకు ఎందుకు ఇవ్వాలని ఆలోచించుకొని తన భూమిలో తానే స్వయంగా వ్యవసాయం చేసుకొని లాభాలను గడించాలని ఆలోచించుకున్నాడు. మొదట 30 ఎకరాలలో రూ. 30 లక్షల పెట్టుబడి పెట్టి మిర్చి పంటను సాగు చేశాడు. మిర్చి పంటను సాగు చేయగా 1 కోటి రూపాయల లాభం వచ్చినట్లు తెలిపాడు. తర్వాత వాణిజ్య పంటలు పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న ఇతర పంటలను వేయకుండా తీగ జాతి పంటలపైనే లాభాలను ఆర్జించవచ్చని ఆలోచించి తీగజాతి కూరగాయలను పండించాలని నిర్ణయించుకున్నాడు.ఈ ఏడాది 25 ఎకరాల్లో కూరగాయల పంటలను సాగు చేశాడు. 13 ఎకరాల్లో బీరకాయ, 8 ఎకరాల్లో టమాట, 4 ఎకరాల్లో కాకరకాయ, 5 ఎకరాల్లో వరి పంటలను వేసి సాగు చేస్తున్నాడు. 25 ఎకరాల్లో సాగు చేస్తున్న కూరగాయలను ఆధునిక పద్ధతులను అనుసరించి సేంద్రియ ఎరువులు, పశువుల పెంటలను వేస్తూ కర్రల సహాయంతో పందిర్లను వేసి జాలీల (వలలు)ను ఏర్పాటుచేసి తీగ జాతి కూరగాయలను పండిస్తున్నాడు. అలాగే ఈ పంటలకు గడ్డి మొలవకుండా మల్చింగ్ విధానాన్ని ఏర్పాటుచేసి డ్రిప్ సిస్టం ద్వారా మొక్కలకు సాగునీటిని అందిస్తున్నాడు. టమాట, బీరకాయ, కాకరకాయ పంటలు సాగు చేయడానికి మొత్తం 16 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టినట్లు తెలిపాడు.1 ఎకరం బీరకాయ పంట పై రూ. 3 లక్షల ఆదాయం వస్తున్నట్లు తెలిపాడు. అంటే 13 ఎకరాల్లో బీరకాయ పంటను సాగు చేయగా రూ. 39 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపాడు. 1 ఎకరం కాకరకాయ పంటపై రూ. 2 లక్షల 50 వేల ఆదాయం వస్తుందని 4 ఎకరాల కాకరకాయ పంట పై రూ. 10 లక్షల ఆదాయం వస్తుందని తెలిపాడు. 1 ఎకరం టమాట పంటపై 30 టన్నుల టమాటాల దిగుబడి వస్తుందని 8 ఎకరాల టమాటా పంటపై 240 టన్నుల టమాట దిగుబడి వస్తుందని 240 టన్నుల టమాటాను మార్కెట్ కు తరలించగా రూ. 2 లక్షల 40 వేల ఆదాయం వస్తున్నట్లు తెలిపాడు. కూలీల సహాయంతో కూరగాయలను తెంపిస్తూ బాక్సుల్లో వేసి అమ్మకానికి నర్సంపేట, నెక్కొండ, వరంగల్ మార్కెట్ లకు తరలిస్తున్నట్లు వివరించాడు. మహిళా కూలీలకు రూ. 250, మగవారికి రూ. 500 చెల్లిస్తున్నానని సుమారు 30 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపాడు.





కూరగాయల పంటల వద్ద నిఘా నేత్రాలు

కూరగాయల పంటల వద్ద నిఘా నేత్రాలను ఏర్పాటు చేశాడు. ప్రతిరోజు కూలీలు ఎంతమంది వస్తున్నారు. పనిచేస్తున్నారా.. లేదా... ఎవరైనా బయటి వ్యక్తులు వచ్చారా... అని చూసుకోవడానికి విద్యుత్ స్తంభానికి నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) ఏర్పాటు చేశాడు. అంతేకాక ఎక్కడ ఉన్నా తన సెల్ లో తన వ్యవసాయ క్షేత్రం వద్ద ఏం జరుగుతుందని చూసుకుంటున్నట్లు రైతు మల్లారెడ్డి తెలిపాడు.

### కూరగాయల పంటలపైనే అధిక ఆదాయం
### ఎర్ర మల్లారెడ్డి, రైతు అమీనాబాద్

వాణిజ్య పంటల కంటే తీగజాతి కూరగాయల పంటలపైనే ఆదాయం ఎక్కువగా వస్తుందని రైతు ఎర్ర మల్లారెడ్డి తెలిపాడు. 25 ఎకరాల్లో బీర, కాకర, టమాట పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపాడు. రూ. 16 లక్షల పెట్టుబడి పెట్టానని మూడు పంటల పేరు మీద రూ.1 కోటికి పైగా ఆదాయం వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపాడు. అంతేకాక 30 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించాడు. కూరగాయల పంటలపై పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువగా ఉంటుందని అందుకే కూరగాయల సాగుపై దృష్టి పెట్టినట్లు తెలిపాడు

# సొసైటీ రుణమాఫీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

## సర్వసభ్య సమావేశంలోసొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్

గణపురం సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: గణపురం వ్యవసాయ సహకార సంఘంలో రైతుల రుణమాఫీ విషయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా చూస్తామని గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం మహాజనసభ సొసైటీ భవన సముదాయ ప్రాంగణంలో నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ అధ్యక్షతన సభ నిర్వహించగా అర్ధవార్షిక జమ-ఖర్చుల గత పాలకవర్గ సమావేశాలపై ఋణమాఫీ, 2023-24 ఆడిట్ నివేదిక పరిశీలన పై సభలో చర్చించారు. ముఖ్యంగా రుణమాఫీపై రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాలకవర్గం ఎమ్మెల్యే ను సంప్రదించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పాలకవర్గం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిరిగినేని బాబూరావు, డైరెక్టర్లు గుర్రం సురేష్, ధరంసోత్ రాంసింగ్, రామంచ చంద్రయ్య, గడ్డం సుమలత, తూర్పునూరి రమేష్, దుగ్యాల సధాకర్ రావ్, పూజారి రాజేందర్, సీనియర్ ఇన్స్ట్రక్టర్ కంకణాల శ్రావణ్ రెడ్డి, రిలీఫ్ రెడ్డి, రైతులు యం.డి చోటేమియా, కసిరెడ్డి వెంకటరమణ రెడ్డి, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ బైరగోని కుమారస్వామి గౌడ్,ఆలూరి కుమారస్వామి, పోలు బుచ్చయ్య, మాదాసు మొగిలి, మార్క రవి, గొర్రె ఎల్లేశ్వర్ యాదవ్, మామిండ్ల మల్లేష్ సిబ్బంది ఇంచార్జ్ సీఈవో పుట్ట సురేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సరళ

## సన్మానించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో నూతన మండల విద్యాశాఖాధికారినిగా జల్లి జిల్లా పరిషత్ పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అందరూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది అందరూ అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనుపాటి పాపమ్మ, తేజవత్ జయ, బోయినపల్లి ప్రభాకర్ రావు, అంగోతు భద్రయ్య, పుల్లూరి జగన్మోహన్, పెద్ది వేంకటేశ్వర రావు, పిన్నింటి బాలాజీ రావు, తగరం యాకయ్య, పూజారి సురేందర్ గౌడ్, బానోతు వెంకన్న,పడిదం కట్టస్వామి, ఉమా శంకర్, పరుపాటి సుధాకర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, పోలెపల్లి రవి, మోతె ఇంద్రసేనా రెడ్డి, నాంపెల్లి విజేందర్, స్వామి, సంతోష్ కుమార్, రాగి శశిధర్, మంచాల రమేష్, నల్ల రవి, ఈక నర్సయ్య, హమీద బాను, మాధురి, సరోజ, ఎంఆర్ సి సిబ్బంది అశోక్, పిటిఐ ఇందిర, ఐఈఆర్పిలు శ్రీనివాస్, రాజేష్, సిఆర్పీ లు సంపత్, స్వామి, బాలు, హేమలత, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికున్ని పరామర్శ

దుగ్గొండిసెప్టెంబర్ 27( మేజర్ న్యూస్) :దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుంచి పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో శుక్రవారం వారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన రాజు గౌడ్ వివరాలను బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన రాజు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చులు,ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోగాకు కృష్ణమూర్తి గౌడ్,మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ



కరుణాకర్ గౌడ్,మాజీ అ ధ్యక్షులు పొగాకు వెంకటేశర్లు గౌడ్, చిట్టి సంఘం బొమ్మగాని సదానందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్,పొగాకు మొగిలి గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, నర్సంపేట మండలం మోకుదెబ్బ కార్యదర్శి దుపటి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని దారపోసిన

## గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: తెలం గాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను దారపోసిన ప్రముఖులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, తెలంగాణ కోసం వారు చేసిన త్యాగం ఎంతో గొప్పదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి ని నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు జ్యోతిని వెలిగించిన అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినా కూడా తెలంగాణకు ఇంకా విమోచన రాలేదని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు చేయకపోవడంపై తన మంత్రి పదవికి సైతం రాజీనామా చేసిన త్యాగ చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీ గారిదని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లాలోని గురుకుల హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు నిధులను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, కుల సంఘ నాయకులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తు చేశారు. సమావేశం అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఆనందం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, కేడిసిసిబి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, శ్యాంసుందర్, తదితరులకు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు కృషి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

### మంచాల ఎల్లయ్యను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



జఫర్ గడ్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిర సహకారంతో కృషి స్టేషన్ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను ఆయన కొనియాడారు. పద్మశాలి కుల బాంధవుడు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపూర్ ఇందిరా లతో చర్చించి తన వంతు సహకారాన్ని అందించి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ మామిడాల సోమనారాయణ, కన్నా సోమశేఖర్, బైరి రవి, సతీష్, అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసే విధంగా

# కళా ప్రదర్శనలు చేపట్టాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆలోచనలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా విస్తృతంగా కళా ప్రదర్శనలు చేపట్టాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పై కళాప్రదర్శనలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయుటకు కళాకారులు ఆటా, పాటల ద్వారా తెలియచేయలని అన్నారు. కీలకమైనదని ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు కళాకారుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కళాకారులకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మీ కళారూపాలు ప్రజల్లో చైతన్యం నింపాలని తెలిపారు.



ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రచనలు, నాటికలు, పాటలు ద్వారా ప్రజలకు తెలిసేలా కళా ప్రదర్శనలు చేయాలని ఆదేశించారు. మేరవేర్చినందుకు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్, విజయలక్ష్మి, జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి



### స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించిన ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాలలో అక్రమ మైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురి కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ కు అందజేసినట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా నిధులను కేటాయిస్తారని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తన ధ్యేయమన్నారు. మిషన్ భగీరథ పథకం గురించి స్పందిస్తూ గ్రామాలు, గ్రామాలకు అనుబంధంగా ఉన్న ఆవాసాలలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం ప్రతిరోజు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించాలని, రాబోయే దసరా, దీపావళి పండుగల సందర్భంగా రహదారులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు



తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించడానికి తగిన ప్రతిపాదనలను కలెక్టర్ కు అంద చేయాలన్నారు. పెద్ద పెండ్యాల, మల్లికుదుర్ల గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికి తగిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. మండలాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఏవైనా సమస్యలపై వస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు సమన్వయంతో నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నారు.వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు. దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేడీలు ఎవరో,అవకాశవాదులు ఎవరో ప్రజలకు తెలుసు

**ఎమ్మెల్యే నాగరాజు పై ఎమ్మార్పీఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు**

**మాదిగల పక్షపాతి,ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన పార్టీ కాంగ్రెస్**

**బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిన ఎమ్మార్పీఎస్**

**ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు :**

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు**

**వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె బాబురావు**



వర్ధన్నపేట,సెప్టెంబర్27(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాదు వర్ధన్నపేట ఎమ్మెల్యేను కేడీ నాగరాజు అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని,కేడీలు ఎవరో,అవకాశవాదులు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసని,అందులో భాగంగానే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె బాబురావు, అన్నారు.

శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ విభాగం నాయకుల అత్యవసర సమావేశంలో నరుకుడు వెంకటయ్య,మన్నె బాబురావులు ముఖ్య అతిథు లుగా పాల్గొని మాట్లాడారు.మాల కుల ఉద్యోగస్తుల సమావేశంలో మాదిగలను కించపర్చేలా,ఏబీసీడీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారని,ఎమ్మెల్యే వ్యాఖ్యలను వక్రీకరించి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ వెంటనే రాజీనామా చెయ్యాలనడం ఎమ్మార్పీఎస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. కమ్యూనిటీ పరంగా మాలల ఓట్లు పూర్తిగా వేశారని, మాదిగలు పూర్తిగా సహకరించారని చెప్పారే తప్ప మాదిగలు ఓట్లు వేయలేదని ఎమ్మెల్యే నాగరాజు ఎక్కడ అనలేదని అన్నారు.మాదిగల పక్షపాతి,ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారిన ఎమ్మార్పీఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై,ఎమ్మెల్యే నాగరాజు పై నిరాధార ఆరోపణలు చేసి బీజేపీ నేతల వద్ద మెప్పు పొందే ప్రయత్నంలో భాగమని విమర్శించారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో దళిత వాడల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ,పార్టీలో ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు పై ఎమ్మార్పీఎస్ నాయకులు అసత్య,అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ తుమ్మల రవిందర్,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరిపెల్లి బాబు,ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,ఎస్సీ సెల్ నాయకులు దావ రవి,దండ్రే శ్రీనివాస్,బెజ్జం పాపారావు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, బందుగు చందర్,మహిళా నాయకురాలు ఒగ్గల మాధవి,చీటూరి రాజు,గొర్రె రమేష్,ఎనమళ్ళ సాయిబాబు,బలిజ వెంకటయ్య,ఒగ్గల కొమ్మాలు, ఒగ్గల రఘు,తూళ్ల రవి,లింగాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా జయంతి వేడుకలు...అన్నప్రసాద వితరణ



ఏటూరునాగారం, సెప్టెంబర్27 ( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయం లో,శుక్రవారం బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ భాను ప్రకాష్ శర్మ, కమిటీ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, అర్చనలు, పలు పూజా కార్యక్రమాలు,బాబా జయంతి సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కాకకండ్ కోవా కేక్ కటింగ్ చేశారు. జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూల అలంకరణ తో సర్వాంగ సుందరంగా అలంకరించారు.అనంతరం మధ్యాహ్నం హారతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సాయిబాబా ను దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇట్టి అన్న ప్రసాద కార్యక్రమానికి రెండు వేల మంది పై చిలుకు విచ్చేసి అన్నప్రసాదం స్వీకరించారు..ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్ కోశాధికారి వెంకట్రావు,సహాయ కార్యదర్శి గంజి రమేష్, ఆలయ పర్యవేక్షకులు, నరసింహా చారి, పెద్దలు చెన్న ముత్తయ్య కందుకూరి సుధాకర్, లింగం లక్ష్మీ నరసింహారావు, నూక ప్రభాకర్ మోడెం రమేష్ వెలగందుల మాధవ్, భజన భక్త మండలి సభ్యులు మైనర్ బాబు,దయాకర్, తో పాటు సుశీల, లలిత, స్వప్న ,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఐడిఓసి కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ ఐడిఓసి క్యాంపస్లో ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు**



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్(సూర్య): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. రాజకీయవేత్తగా, బహుభాషా కోవిదుడిగా బాపూజీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా.. తెలంగాణకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు బాపూజీ అని గుర్తు చేశారు. గైర్ ముల్కీ ఉద్యమంలో గర్జించిన ఏకైక తెలంగాణ వీరుడు ఆయనే అని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్క చెయ్యని త్యాగధనుడు అతనొక్కడేనని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలులు' అంటూ క్యాంపస్లో ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీ నర్సింహ, టి ఎన్ జి ఓ ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీ రోహిత్ మైస గారు, వైస్ ప్రెసిడెంట్ సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**తొర్రూరు తహసిల్దార్ జీ శ్రీనివాస్**

**తహసిల్దార్ కార్యాలయంలో**

**కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక**



తొర్రూరు సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహింపకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ఆర్.ఐ బషీర్, ఏ ఎస్ ఓ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, జ్యోతి, వనిత, ప్రసన్న, సందీప్, యశ్వంత్, రమేష్, సుధాకర్, జానీ, రవి, ధరణి ఆపరేటర్ ప్రశాంత్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం సంతోషదాయకం**

**టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



వర్ధన్నపేట సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాకలెక్టరేట్లు ,డివిజన్ ,మండల అధికారులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి కొత్త ఫోటోను ఏర్పాటు చేయాలని ఆదేశించిన ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయంతి వేడుకలు

### పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంపీడీవో శ్రీనివాస్



పరకాల రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ,తెలంగాణ పోరాట యోధుడు క్విట్ ఇండియా పోరాటం ,గైర్ ముల్కీ ఆందోళన చేసిన ధీరుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విద్యావతి. టెక్నికల్ అసిస్టెంట్ లు స్వప్న.రాధిక.కుసుమ. కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్. రాజేంద్రప్రసాద్.నవీన్ కుమార్.ప్రకాష్.సాగర్ .తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### బీసీ సంఘం నాయకుల డిమాండ్




నర్సంపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని స్థానిక ఆచార్య కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి కాంగ్రెస్ డిక్లరేషన్లో వాగ్దానం చేసిన కుల జనగణ చేపట్టి తెలంగాణలో బీసీల జనాభా శాతం ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు గతంలో మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోల్తి సారయ్యగౌడ్ ,నరేందర్,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ ,పెండెం భాస్కర్, జీజుల సాగర్, రఘుపతి , సాంబారాతి మల్లేశం ,సంఘాల శివకృష్ణ, గిరగాని శ్రీనివాస్, రాజు యాదవ్ ,రాంబాబు గౌడ్, ముద్దంగుల సంపత్ , మచ్చిక రాజు, శీలం వీరన్న,ఆబోదు రాజు , ,మధు చంద్ర తదితరులు పాల్గొన్నారు.



### మావోయిస్టుల వారోత్సవాలు నేపథ్యంలో

## ముమ్మరంగా వాహన తనిఖీలు

### మావోయిస్టు నేపథ్యంలో సీఐ బండారి కుమార్

వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : మావోయిస్టులు తలపెట్టిన వారోత్సవాలు నేపథ్యంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగాములుగు-భద్రాద్రి జిల్లా సరిహద్దు ప్రాంతమైన వెంకటాపురం మండలం పరిధిలోయాకన్న గూడెం గ్రామ సమీపం లోవాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని సీఐ బండారి కుమార్ అన్నారు వాహనాలు తనిఖీల్లో భాగంగా అనుమానత వ్యక్తులను ప్రశ్నిస్తూ ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు తదితర గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత అపరిచిత ఎవరైనా వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని వారికి తెలియజేశారు అలాగే ఎవరు కూడా మావోయిస్టు కార్యక్రమాలకు సహకరించవద్దని ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు,సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్.పి.ఎఫ్

### ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కాజీపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) ఆర్.పి.ఎఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ దినోత్సవాల వేడుకల దృష్ట్యా వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం కాజీపేట ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హనుమకొండ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, ధీర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సమన్వయం తో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ రక్తదాన శిబిరంలో కాజీపేట రైల్వే స్టేషన్లో పనిచేస్తున్న ఆర్పిఎఫ్ సిబ్బంది తోపాటు ఇతర విభాగాల సిబ్బంది అంటే కమర్షియల్, టెలికాం, ఇంజినీరింగ్, పివే, ఎలక్ట్రికల్, తదితర విభాగాల సిబ్బంది మరియు స్థానిక కాజీపేట పోలీసులు, హనుమకొండ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. మొత్తం 52 మంది సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ఆర్ పి ఎఫ్ రైజింగ్ డే వేడుకల సందర్భంగా రక్తదానం చేసిన ఇతర సిబ్బందికి కాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తరపున ప్రతి దాతకి ఆర్ పి ఎఫ్ కాజీపేట సిఐ ఎం సంజీవరావు సర్టిఫికెట్స్ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## 108 కి కాల్ వచ్చిన వెంటనే స్పందించాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్



కమలాపూర్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ ని ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, హనుమకొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 108 ,102 వాహనాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వాహనాల యొక్క పనితీరుతో పాటు అంబులెన్స్ లో ఉన్నటువంటి పరికరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెరుగైన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి అధునాతన టెక్నాలజీ తో కాల్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన జరిగిన స్థలానికి త్వరగా చేరుకొని వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్ కి చేర్చాలన్నారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సరైన సమయంలో ఆసుపత్రికి చేరుస్తూ ప్రాణం పోయడంలో 108 సిబ్బంది కీలకంగా పని చేస్తున్నారని కొనియాడారు. అలాంటి సమయంలో 108 సిబ్బంది బాధ్యతగా ఉండాలన్నారు. అలాంటి సేవలను గుర్తించి ఆగస్టు 15 న కలెక్టర్ చేతుల మీదుగా కమలాపూర్ 108 ఈఎంటి ఉపేందర్ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు కూడా అందుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం టీ శ్రీనివాస్, పైలట్ కుమారస్వామి పాల్గొన్నారు.

### ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## ఆచార్య బాపూజీ చరిత్ర పుటల్లో నిలుస్తారు

### మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు



ఆత్మకూరు సెప్టెంబర్ 27, (సూర్య న్యూస్): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెలిదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి గా తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగానే కాదు, రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న గొప్ప ప్రజ్ఞాశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని అన్నారు. ఉద్యమాలే జీవితంగా బతికి, తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారపోసిన ధీశాలి బాపూజీని వెల్లడించారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చే వరకు ఏ ఒక్క పదవిని తీసుకోనని చెప్పి ఆచరించిన మహా నిష్ఠాగరిష్ఠుడు బాపూజీ ని తెలిపారు.నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన తరగతుల ఉద్యమం,చేనేత సహకారోద్యమం,తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్యోద్యమం,ప్రత్యేక తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలు చేసిన బహుముఖ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ని కొనియాడారు. బాపూజీ లాంటి నిస్వార్థ నాయకుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. బాపూజీ లాంటి నాయకులు చేసిన పోరాటాల నుండి ప్రతీ ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సదానందం ,మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు బలబద్ర కిషోర్, పాపని రవీందర్, ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు వడ్డేపల్లి వేణుగోపాల్, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్త కేదారి, పద్మశాలి యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, కొంపెల్లి రవి ,చిమ్మని బిక్షపతి, బలబద్ర రవీందర్ ,రవి,మాచర్ల సదానందం, సుదర్శన్ ,వడ్డేపల్లి కోటయ్య వడ్డేపల్లి నరసయ్య, బలబద్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కార్యకర్తలకు అండగా ఉంటానని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం సర్వాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు భోగి ఓదెలు మరియు మోరె మల్లయ్య లను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు తిప్పర్తి సాంబశివరెడ్డి. భీముడి నాగిరెడ్డి. సూదాటి వెంకటేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ సభ్యులు మేకల సతీష్. మాజీ సర్పంచ్ భోగం శ్రీలత రవీందర్ .అధికార ప్రతినిధి లింగాల తిరుపతి. వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ భాస్కర్.యూత్ నాయకులు గుడికందుల శివ.తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం



### తహసిల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు
### పూలమాలవేసి నివాళులు అర్పించిన తహసిల్దార్ నాగరాజు

పరకాల రూరల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు నడి కూడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ.నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం. వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ లావుడియా హేమా నాయక్.సీనియర్ అసిస్టెంట్ తిరుపతి.ఎంపీఎస్ఓ సునీత .మండల్ సర్వేర్ లక్ష్మీ ప్రసన్న.జూనియర్ అసిస్టెంట్ విజేందర్.మహేష్ .ఈశ్వర.విజయలక్ష్మి.రికార్డు అసిస్టెంట్ ఆరోగ్యం.ప్రభాకర్ .రాణి.ధరణి .ఆపరేటర్ శివ.అటెండర్ వీరస్వామి .సంపత్. రాజమౌళి.తదితరులు పాల్గొన్నారు.

# యువత కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు చేసిన సేవలు ఎనలేనివని తెలంగాణ యువత కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలంగాణ తొలి దశ ఉద్యమం1969లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నుండి తన మంత్రి పదవిని రాజీనామా చేసి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం జరిగిందని మలిదశ ఉద్యమంలో కూడా నిస్వార్ధంగా తన సొంత ప్రయోజనాలను కాంక్షించకుండా తెలంగాణ సమాజానికి సేవ చేసిన వ్యక్తులలో కొండా లక్ష్మణ్ బాపూజీ మొదటి వరుస లో ఉండడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ ,డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు,బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ ఏ.అన్నపూర్ణ,డాక్టర్ బి యం.వినోద్ కుమార్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్,ఆర్ పూజిత, పి ఉపేందర్, బి వంశీ, డి ఎస్ రామన్న,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్క ఉపాధ్యాయుని కలవాలి



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోతు లక్ష్మణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 30న టీచర్ ఎమ్మెల్సీ నోటిఫికేషన్ రానుందని దీనిలో ఓటు వేయడానికి ట్రెజరీ ద్వారా జీతభత్యాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులందరూ అర్హులైనని తెలిపారు వీరందరూ నూతనంగా ఓటు హక్కు కోసం ఫోన్ నెంబర్ 19 ఫారం ను నింపి దరఖాస్తు చేయవలసిందిగా ఉపాధ్యాయులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్రోల్మెంట్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుని కలిసి ఈసారి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, జిల్లా అధికార ప్రతినిధి ధార హిందూ భారతి, జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, నాగయ్య శాస్త్రి జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల శ్రీను, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు భవాని ప్రసాద్, భుక్య లింగం, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ప్రతి పాఠశాలలో అంకితభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తి సోమిరెడ్డి

### వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు
### పదవి విరమణ పొందుతున్నసోమిరెడ్డి కి ఘన సన్మానం



నెల్లికుదురుసెప్టెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య): ఏ పాఠశాలలోనైన అంకితభావంతోపనిచేసిన గొప్ప వ్యక్తి సోమిరెడ్డి అనిఉపా ధ్యాయ బృందం అన్నారు.శుక్రవారం మండలంలోని రాజుల కొత్తపెల్లి గ్రామం లో ఎంపీపీఎస్ పాఠశాలఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొండేటి సోమిరెడ్డి సునీత పదవివిరమణ పొందు తున్న కార్యక్రమంలో భాగంగా దంపతులకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం వారు పాఠశాలకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి బడిబాట కార్యక్రమంలో విద్యార్థులతోఎన్రోల్మెంట్ చేయిం చడంతో తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను,ప్రభుత్వ పాఠశాలలఔన్నత్యాన్ని చాటి చూపారని అన్నారు.తనకు విడదీయలేని అనుబంధం ఏర్పడిందని, ఉపాధ్యాయులను విద్యార్థులను వదిలి వెళ్ళడానికి చాలా బాధాకరంగా ఉన్నది అన్నారు.ఈ కార్యక్రమం లోఎంఈఓ రాందాస్, హెచ్ఎంలుఉపాధ్యాయులువివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## ఎంపీడీవో అడ్డూరి బాబు



కాటారం, సెప్టెంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగటిపూట కొట్టే దోమల వల్ల డెంగ్యూ, చికెన్ గున్య వంటి వ్యాధులు ప్రబులుతాయని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి అన్నారు. ఇండ్లలో, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్, ఏఎన్ఎం శామలత, అంగన్వాడీ టీచర్ సుశీల, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశా కార్యకర్తలను పాల్గొన్నారు.

# పశుసంవర్ధక, ఉద్యాన వన శాఖాధికారులను కలిసిన ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు

### పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు, కూరగాయల సాగుపై పూర్తి స్థాయిలో మహిళలకు ఆర్థిక అభివృద్ధి అందించాలిని కోరుతూ వినతి పత్రం



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, సి హెచ్ నరేష్ లు ప్రజల పక్షాన శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి, అదేవిధంగా ఉద్యాన వన శాఖాధికారికి జిల్లా పరిధిలో కల్తీ పాలను నివారించుటకు, అరొగ్య భారత్ నిర్మాణం లొ పశుసంవర్ధక శాఖ వారు సరైన ప్రణాళికలు తయారుచేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన డ్వాక్రా మహిళ గ్రూపులకు పాడి పరిశ్రమపై పూర్తి అవగాహన పశుసంవర్ధక శాఖ ద్వారా కల్పిస్తూ ప్రతి మండలం నుండి పదివేల లీటర్లకు తగ్గకుండా పాల సేకరణకు ప్రణాళికలు తయారు చేయాలని, మహిళా అర్థిక అబివృద్ధి తమరు పూర్తి సహకారం అందించలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి, అలాగే జిల్లా ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని కూరగాయల సాగుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి కూరగాయల సాగు విస్తీర్ణం పెంచి జిల్లా ప్రజలకు తాజా కూరగాయలు అందించుటకు కృషి చేయాలని గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన ద్వారా మహిళా గ్రూపులకు కూరగాయల సాగుపై పూర్తి అవగాహన ఉద్యాన వన శాఖ ద్వారా కల్పిస్తూ ప్రతి మండలం నుండి అవసరాలకు సరిపోయేటట్లుగా కూరగాయల సేరరణకు ప్రణాళికలు తయారు చేయాలని మహిళల ఆర్థిక అభివృద్ధికి తమరు పూర్తి సహకారం అందించాలని జిల్లా అధికారులను కోరడమైనది.




## కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దు

### ఏఐసీటీయు ఆధ్వర్యంలో ప్రచారం

కేసముద్రం, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని కోరుతూ ఏఐసీటీ యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో శుక్ర వారం మండలంలోని బోడ మంచ తండాలో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ..ఇతర రాష్ట్రాలైన ఢిల్లీ ,పంజాబ్, హర్యాన,కేరళ,తమిళనాడు, కర్ణాట కలలో భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్స్, స్కాలర్ షిప్స్ లాంటి వి అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించా లనే ఆలోచనలను విరమించుకోవాలని అన్నారు.వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని,వెల్ఫేర్ బోర్డుకు అడ్వైజర్ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఆయన అన్నారు.అదేవిధంగా ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ,ఏసిఎల్, డి సి ఎల్,జే సిఎల్,సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కంచ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు ధరావత్ రమేష్ ,బాలు, కుమారస్వామి,మల్సూర్, రమేష్ ,జరుపల బాలు, జై తార, జి.రమేష్,బోడ మంగ్య, సోనా తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేట మండల పశువైద్యాధికారి మంజీలాల్



చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): నేడు శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలను వేస్తున్నట్లు చెన్నారావుపేట మండల పశు వైద్యాధికారి మంజీలాల్ శుక్రవారం తెలిపారు. మండలంలోని అన్ని పశువుల ఆసుపత్రుల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలను వేయనున్నట్లు తెలిపారు. కావున పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు

### దాడిలో గాయపడిన ఇద్దరు వ్యక్తులు





తాడ్వాయి సెప్టెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని దామెర వాయి గ్రామంలో ఫారెస్ట్ అధికారులపై గురువారం అర్ధరాత్రి దాడి చేసిన వ్యక్తిల వివరాలను శుక్రవారం ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిసిన వివరాల ప్రకారం ఫారెస్ట్ అధికారి డిఆర్ఓ కృష్ణవేణి పిర్యాదు మేరకు ఫారెస్ట్ అధికా రుల మీద దాడి చేసినటువంటి ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు నిందితులు గంటా సూరజ్ రెడ్డి గున్ను,గంట శశిధర్ చంటి,పాండవుల సాయి,నీరటి శ్రీకాంత్,మాధరి చంటి కేసు నమోదు చేశారు.గురువారం 26.09.2024 రాత్రి అ1 సూరజ్ రెడ్డి కి సంబంధించిన జెసిబి దామెరవాయి ఏరియా లో రిజర్వు ఫారెస్ట్ డామేజ్ చేస్తున్నారన్న సమా చారం మేరకు ఎఫ్ ఎస్ ఓ వినోద్ కుమార్,ఎఫ్ బి ఓ లు శరత్ చంద్ర,సుమన్,ఎఫ్ బి ఓ,బేస్ క్యాంపు ఉద్యోగి ఎట్టి శ్రీను,డ్రైవర్ రాజేందర్ లు కలిసి రాత్రి పెట్రోలింగ్ వెళ్లగా దామెరవాయి గ్రామం వద్ద జేసీబీ ఎదురైయింది.జేసీబీ ని ఆఫీస్ కి తీసుకెళ్తున్న క్రమంలో నిందితులు వినోద్,శరత్ ల పైన హత్య ప్రయత్నము చేసినారు అని,సుమన్ ఫోన్ ని డామేజ్ చేసి ప్రభుత్వ జీప్ లైట్ అద్దాలు పగలగొట్టి చంపుతామని బెదిరించి, విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తుల మీద చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాని ఆయన తెలిపారు.



## ఘనంగా చిరు ధాన్యాల సంవత్సరం- పోషణ పక్ష

### చిన్నారులకు అక్షరాభ్యాసం

చెన్నారావుపేట సెప్టెంబర్ 27(సూర్య మేజర్ న్యూస్): మండలంలో ని కంది గడ్డ తండా గ్రామ శివారు అవుసుల తండ అంగన్ వాడి కేంద్రంలో చిరు ధాన్యాల సంవత్సరం-పోషక పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పారిజాతం పాల్గొని గర్భిణీలకు, పిల్లలకు, తల్లులకు చిరు ధాన్యాలు, పోషక విలువలు వాటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అలాగే చిన్నారులకు అక్షరాభ్యాసం, తల్లులకు, గర్భిణీ లకు హ్యాండ్ వాష్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల, అంగన్వాడి టీచర్ విజయ, ఆయా ఉమ, బాలింతలు, గర్భిణీలు, తల్లులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి నూతన ఎమ్ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్ శ్రీదేవి

### సన్మానించిన హెచ్ ప్రదనోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి





దంతాలపల్లిసెప్టెంబర్27 (సూర్య మేజర్ న్యూస్) మండలానికి నూతన ఎంఈఓ గా శుక్రవారం ఎమ్ ఆర్ సి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన,ఎమ్ఈఓ ఎమ్.శ్రీదేవి,ఆమెను కార్యాల యంలో లో కలిసిన దంతాలపల్లి ప్రధానోపాధ్యా యులు,యస్ సి హెచ్.ఎమ్ పి.వేణు మాధవ రెడ్డి వారిని ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్ ఈ ఓ శ్రీదేవి పాఠశాలలో ఉన్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల హాజరు శాతం గురించి వివరంగా తెలుసుకుంబరు ఎమ్ ఈవో గా స్థానికంగా ఉండడం వల్ల ఉపాధ్యాయుల సమస్యలు పాఠశాలలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం ఉంటుంది అని వేణుమాధవ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారూ,ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ సి సిబ్బంది షారూను,ప్రవీణ్ కుమార్ వి.మహేష్ పి.రామకృష్ణ సి ఆర్ పి సి హెచ్ మురళి మోహన్, కవిత,రాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టూరిజం డే అవగాహన సదస్సు

### యన్ యమ్ యమ్ యస్ పుస్తకాలు పంపిణీ

### కుమ్మరికుంట్ల జెడ్పి హెచ్ యస్ పాఠశాలలో




దంతాలపల్లి సెప్టెంబర్27 (సూర్య మేజర్ న్యూస్):లయన్స్ క్లబ్ ఆఫ్ తోర్రు ర్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చింతల సురేష్అధ్యక్షతన ఈరోజు టూరిజం డే సందర్భంగా జడ్.పి.హెచ్.స్ కుమ్మరి కుంట్లలో విద్యార్థులకు టూరిజొా డే అవగాహన సదస్సు మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ పుస్తకాలు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ టూరిజం డే ప్రాశ స్త్యాన్ని విద్యార్థులకు వివరిస్తూ యన్ యమ్ యమ్ యస్ పుస్తకాలను విద్యా ర్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షలో రాణించాలని, తల్లిదండ్రులకు ఉపా ధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకట రాజరత్నం మాట్లాడుతూ ఇలాంటి మోటివేషన్ క్లాసులు విని మీ క్యారెక్టర్ డెవలప్ చేసుకోవాలని అన్నారు. ఫాస్ట్ ప్రెసిడెంట్ ఆర్ యాకయ్య మాట్లాడుతూ చిన్న వయసు నుండే కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో నడ వాలని అన్నారు.కోశాధికారి ఎద్దు వెంకన్న గారు మాట్లాడుతూ లైన్స్ టీచర్స్ క్లబ్ ద్వారా వరద బాధితులకు సహాయం చేశామని విద్యార్థులు కష్టపడి చదువుకోమని అన్నారు.లైన్స్ క్లబ్ డైరెక్టర్ గుర్రం వెంకన్న మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పేది విని జీవితములో స్థిరపడండి అన్నారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజా రత్నం మాట్లాడుతూ ఇంత దూరం వచ్చి మా పాఠశాలను ఎంచుకోవడం మాకు ఆనందదాయకంగా ఉంది అని టీచర్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎద్దు వెంకన్న మరియు, టీచర్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్,ఆర్ యకయ్య, లైన్స్ క్లబ్ డైరెక్టర్ గుర్రం వెంకన్న,టి పి యూ యస్ నాయకులు హరిబాబు, లైన్స్ క్లబ్ తొరూర్ జనరల్ సెక్రెటరీ తమ్మి రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కొండాలక్ష్మణ్ బాపూజీ కి భారత్ రత్న అవార్డు ఇవ్వాలి

### ఘనంగా కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### శ్రీ చేతన్య పద్మశాలి సంఘము గ్రామశాఖ అధ్యక్షులు అంకం సతీష్

### ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి సోమేశ్వర్



దంతాలపల్లి,సెప్టెంబర్ 27 (సూర్య మేజర్ న్యూస్): దంతాలపల్లి మండలకేంద్రంలో శుక్రవారం శ్రీ చైతన్య పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు,బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం శ్రీ చైతన్య పద్మశాలి సంఘము దంతాలపల్లి శాఖ గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం సతీష్ అధ్యక్షతన జరుగగా.కార్యక్రమానికి ముఖ్య అతదిగా జిల్లా కార్యదర్శి సోమేశ్వర్ ముఖ్య హాజరై కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు,తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.వారి సేవలను గుర్తించి ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిట్టకొల సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు,నాయకులు నాగుల ఉమేష్, వీరాబత్తిని శ్రీనివాస్,పొన్నం వెంకటేశ్వర్లు,అంకం రాజేష్,పొన్నం తిరుపతి, అనుమాండ్ల శ్రీనివాస్, పెండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



గీసుగొండ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): 16వ డివిజన్ ధర్మారం లో పద్మశాలి సంఘము జిల్లా నాయకులు ఎలిగేటి కిష్టయ్య ఆధ్వర్యంలో ధర్మారం లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమం లో భాగంగా కిష్టయ్య బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం కిష్టయ్య మాట్లాడు తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించరన్నారు. నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో వీరస్వామి, గంగుల రమేష్ ,పిట్టల రాజు, ఆరె కుమార్ ,మురళి ,గట్టిగొప్పుల రమేష్, సదానందం, ముదిరాజ్ నాయకులు సంపత్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీ కేంద్రాలలో లభించే సేవలను

## సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ దామోదర్

### ఎంపీడీఓ ఉదయశ్రీ

### పోషణ మాసంలో భాగంగా సామూహిక

### సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం



కేసముద్రం,సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): అంగన్వాడీ కేంద్రాలలో లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ ఉదయశ్రీ అన్నారు. పోషణ మాసంలో భాగంగా కేసముద్రం స్టేషన్ లో శుక్రవారం పెనుగొండ సెక్టార్ లెవల్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో ఉదయశ్రీ చేతుల మీదుగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన,అక్షరాభ్యాసం తదితర కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ... అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు అందిస్తున్న పోషకపదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ మాట్లాడుతూ.. బాలామృతం పిల్లల శారీరక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో ఆడపిల్లల శాతం మరీ తక్కువగా ఉందని అన్నారు. ఏఎన్ఎం ప్రమీల మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, లలిత,పుష్పలీల,రమ జ్యోతి, లలిత, కవిత తో పాటు పలువురు అంగన్ వాడీ టీచర్లు,ఆయాలు ఆశాలు,చిన్నారుల తల్లులు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారి పైన జరిగిన దాడిని ఖండించిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : అర్ధరాత్రి భారీ యంత్రాలతో దట్ట మైన అడవులను తొలిగిస్తూ ఉం డగా అడ్డు వచ్చిన సోలం శరత్ పైన ఇనుప రాడ్లతో విచక్షణ రహి తంగా దాడి చేసిన గున్న సూరజ్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. వలస గిరిజనేత రుల దాడులతో ఆదివాసీలు నిత్యం భయాందోళనలకు గురి అవుతు న్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఈ ఘటనను ఆయన శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా ఖండించారు. తాడ్వాయి మండలం లోని దామరవాయి అడవుల్లో విధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారి పైన గిరిజనేతరుడు దాడి చేయడాన్ని నర్సింహా మూర్తి తీవ్రంగా ఖండించారు. ఆదివాసీల పైన దాడులు నిత్య కృత్యం అవుతున్నాయని అన్నారు. . విధి నిర్వహణ లో దుండగుల చేత అత్యంత దారుణంగా దాడి చేయబడిన సోలం శరత్ కి మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ప్రభుత్వం దోషిని శిక్షించడం లో చిత్త శుద్ధితో వ్యవహరించాలని కోరినారు. సూరజ్ రెడ్డి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినప్పటికి రెవిన్యూ అధికారులు ఎందుకు అతని పైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం లో ఆదివాసీ మహిళల పైన దాడులు పెరుగుతున్నా యని అన్నారు.రాష్ట్రంలోని ఆదివాసీలకు కనీస రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీ ఉద్యోగి పైన జరిగిన దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలి అని అన్నారు. రాష్ట్రం లోని ఆదివాసీల పైన జరిగే వరుస దాడులకు ప్రభుత్వ ఉదాసీనత వైఖరే ప్రధాన కారణం అన్నారు. ఇది ఆదివాసీ సమాజం పైన జరిగిన దాడి గా అభివర్ణించారు. వలస నిరోధక చట్టానికి విరుద్ధంగా షెడ్యూల్ ప్రాంతాల్లోకి వచ్చిన వలస వాదులను తక్షణమే మైదాన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. వలస వాదుల కారణంగా ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు విచ్చిన్నం అవుతున్నాయని, గిరిజన ప్రాంత సంపద మొత్తం కొల్లగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతుల ఖాళీ గన్ని సంచులకు 50 చెల్లించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ - సోమిడి శ్రీనివాస్



వరంగల్ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఖాళీ సంచులకు 50 రూపాయల చొప్పున రైతులకు చెల్లించే విధంగా మార్కెట్ బైలాను అమలు చేయాలని కార్యదర్శి నిర్మల కు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరపున మెమొరండం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల పత్తి, మిర్చి కాళీ గన్ని సంచులకు 50 రూపాయల చొప్పున వ్యాపారస్తులు చెల్లించాలని, రైతులు బస్తాకో కంటికి 80 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు కానీ, వ్యాపారస్తులు (ఖరీదార్లు) నుండి రైతులకు బస్తకోకంటికి 30 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. చెల్లిస్తున్న రూపాయలు మార్కెట్ బైల అనుసారంగా రెండు సంవత్సరాల కు ఒకసారి ఇట్టి బస్తాలకు రేట్లు పెంచవలసిన అవసరం ఉంటుంది రెండు సంవత్సరాలు కావస్తుంది కాబట్టి మార్కెట్ కార్యదర్శి చొరవ చూపి కాళీ బస్తకో కంటికి ఇప్పుడు. చెల్లిస్తున్న 30 రూపాయలు మరియు మరో20 రూపాయలు పెంచి మొత్తంగా 50 రూపాయ లు రైతుల ఖాళీ బస్తకోకంటికి వ్యాపారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓదేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాలు రెడ్డి , జిల్లా కోశాధికారి సిరుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేతబడి చేశాడనే అనుమానంతో వృద్ధుడిని హతమార్చిన వ్యక్తి

### చిన్న ముప్పారం గ్రామంలో వృద్ధుడి దారుణ హత్య





ఇనుగుర్తి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య(60)ను అదే గ్రామానికి చెందిన వ్యక్తి హత్య చేసిన సంఘటన చిన్నముప్పారంలో చోటు చేసుకుంది.ఈ విషయం తెలుసుకున్న తొర్రూర్ సిఐ కే జగదీష్,నెల్లికుదురు ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు సంబంధించిన వివరాలను సేకరించారు.స్థానిక ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం రాజు (45) అనే వ్యక్తికి 30 సంవత్సరాల క్రితం కోమల అనే యువతితో వివాహం జరిగింది.కొన్ని కుటుంబ సమస్యల వల్ల భర్తతో గొడవపడి భార్య పిల్లలు 10 సంవత్సరాలుగా మల్లం రాజుకు దూరంగా ఉంటున్నారు.భార్య పిల్లలు వదిలేయడం వల్ల మానసిక బాధతో మద్యానికి బానిసై నిత్యం మద్యం సేవించి కర్రలు పట్టుకొని గ్రామస్థులను భయాందోళనలకు గురిచేస్తుండేవాడని అన్నారు.ఇదే క్రమంలో మల్లం యాకయ్య అనే వృద్ధుడు తనపై చేతబడి చేశాడని గత కొద్ది రోజుల్లో నుండి నిద్ర పట్టడం లేదు,ఆకలి అవ్వడం లేదని యాకయ్య మీద అనుమానంతో శుక్రవారం తెల్లవారుజామున చాపల వేటకు వెళ్తున్న యాకయ్య తల మీద మంచం పట్టేతో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య చేసిన నిందితుడిని గ్రామస్థులు పట్టుకొని త్రాడుతో చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించారు.నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ రమేష్ బాబు అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.మృతి చెందిన వ్యక్తికి భార్య సోమక్క,కుమారుడు సురేష్,కూతురు నాగలక్ష్మిలు ఉన్నారు.

# గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం గంగదేవి పల్లి



### ఆదర్శగ్రామం గంగదేవి పల్లి లో ఘనంగా పర్యాటక దినోత్సవం
### ప్రకృతి అందాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత
### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ సెప్టెంబర్ మేజర్ న్యూస్ (సూర్య)గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని గంగాదేవి పల్లి గ్రామం నుండే చూస్తున్నామని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులు అర్పించారు. చిత్రలేఖనంలో బహుమతులు పొందిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టూరిజం ఉత్సవాలు రామప్ప టెంపుల్ ,ఖిలా వరంగల్ లో జరుపుకుంటున్నామని,ఈ సంవత్సరం ఆదర్శ గ్రామమైన గంగదేవి పల్లి గ్రామంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ ఉత్సవాలు జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ను కోరిన క్రమంలో ఉత్సవాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా అధికార యంత్రంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గంగాదేవి పల్లి గ్రామం మోడల్ విలేజ్ గా అభివృద్ధి చెందిందంటే గ్రామస్తులు కలిసికట్టుగా ఉండడమే నిదర్శమని, దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలవడం చాలా సంతోషకరమన్నారు.ప్రపంచ స్థాయిలో పర్యాటకం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం ప్రపంచ పర్యాటక దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు.గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని గంగాదేవి పల్లి గ్రామం నుండే చూస్తున్నామని, గ్రామాభివృద్ధి తన వంతు సహాయం అందజేస్తానని అన్నారు.విహారయాత్రలతో మానసిక ఒత్తిడికి దూరమై ప్రశాంతత లభిస్తుందని,ప్రకృతి అందాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఎంఎల్ఏ అన్నారు.పర్యాటకం ఒక దేశానికి తెచ్చే ఆర్థిక ప్రభావంతో పాటు, దేశాల సామాజిక, రాజకీయ,సాంస్కృతిక వాతావరణాన్ని ప్రభావితం చేయడంలో కూడా పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పర్యాటకం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ప్రపంచ పర్యాటక దినోత్సవం యొక్క ప్రాథమిక లక్ష్యం అని అన్నారు.దాని ఆర్థిక ప్రభావానికి మించి, పర్యాటకం దేశాలు , ప్రాంతాల సామాజిక, రాజకీయ ,సాంస్కృతిక ఫాబ్రిక్ను గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు.ఇది విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం.ప్రపంచ పర్యాటక దినోత్సవం యొక్క ఉద్దేశ్యం అని అన్నారు.కార్యక్రమంలో డిఆర్డిఏ కౌసల్యాదేవి, గీసుగొండ తహసిల్దార్ రియాజుద్దీన్ ,ఇన్చార్జ్ ఎంపీడీవో కమలాకర్ , మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మండుతున్న నిత్యావసరాల ధరలు

## సామాన్యులకు కన్నీళ్లు



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. ధరలిట్టా మండబట్టే.. అంటూ సీజను సీజనుకూ పాటందుకోవడం తప్ప మరో దిక్కు లేకుండా పోతోంది. కడుపులో పేగులు చల్లబడాలంటే.. నోట్లోకి నాలుగువేళ్లూ పోవాలంటే.. కలో గంజో కాయో కూరో వండుకోవాలిగా. కానీ.. పొయ్యిలో మండాల్సిన మంట గుండెల్లో మండుతోంది. ఇప్పుడున్న ధరాఘాతానికి.. మరీముఖ్యంగా మధ్యతరగతి జీవుడి బతుకు మళ్లీమళ్లీ దుర్భరమౌతోంది.పచారీ సామాన్లకో, కాయగూరలకో సంచి పట్టుకుని బైటికెళితే.. గుండెలు బరువెక్కకుండా ఇంటికొస్తామన్న గ్యారంటీ లేకుండా పోతోంది. ఔను మరి.. కొండెక్కి చుక్కలనంటుకున్నాయి నిత్యావసరాల ధరలు. వంట నూనెలు భగ్గుమంటుంటే.. కూరగాయల ధరలు కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నాయి. కొత్తిమీర కొనాలన్నా యాభైనోటు బైటికి తియ్యాల్సిన పరిస్థితి. పండగ సీజన్లో మిడిల్క్లాసోడ్ని భయపెట్టి చంపేస్తున్నాయి తాజా ధరలు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతినడం, దిగుబడి తగ్గిపోవడం, రవాణా సమస్యలు.. అన్నీ కలిపి కూరగాయల ధరల్ని కొండెక్కేలా చేశాయి. బహిరంగ మార్కెట్లే కాదు.. రైతుబజార్లలో కూడా ఏది కొనబోయినా కొరివే. సరిగ్గా నెలరోజుల కిందట కిలో పాతిక రూపాయలకొచ్చిన టమోటా ఇప్పుడు రెండింతలై హాఫ్ సెంచరీ పలుకుతోంది. 50 నుంచి 70 రూపాయలు ఇచ్చుకుంటే తప్ప కిలో కూరగాయలు రావడం లేదు. దానికి తోడు వెల్లుల్లి, ఉల్లి ధరలు సైతం కొన్నవాళ్లకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.మార్కెట్లో వంట నూనెలు సైతం భగ్గుమంటున్నాయి. పామాయిల్, సన్ ఫ్లవర్ నూనెలు లీటర్కు 20 రూపాయలకు పైగా పెరిగింది. వేరుశనగ నూనె 160 రూపాయలు దాటి.. డబుల్ సెంచరీని టచ్ చెయ్యబోతోంది. కొబ్బరి నూనెదీ అదే దారి. వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలు భారీగా పెంచడమే ఈ మంటకు కారణమట. బుక్కయ్యేది మాత్రం వినియోగదారుడే. ఆకుకూరలైతే ముట్టుకుంటే చాలు అగ్గి రాజుకుంటోంది. మార్కెట్లో ఇతర కూరగాయలతో పోలిస్తే ఆకుకూరల రేట్లు కాసింత కనికరిస్తాయి. అందరికీ అందుబాటులో ఉంటాయి. 20 రూపాయలకు ఆరు కట్టల పాలకూరొచ్చేది. పదిరూపాయలిస్తే రెండుమూడు కొత్తిమీర, పుదీనా కట్టలొచ్చేవి. ఇప్పుడైతే. వందనోటిస్తే తప్ప వచ్చేదే లే అంటోంది కొత్తిమీర.
రెండు వందనోట్లు పట్టుకెళితే కనీసం నాలుగైదు రకాల కూరగాయలతో చేతిలో సంచి నిండేది. ఇప్పుడైతే వెజిటబుల్ బడ్జెట్ కూడా ఐదొందలు దాటిపోతోంది. సాధారణంగా కార్తీక మాసంలో కూరగాయల ధరలు పెరుగుతాయి. ఖరీఫ్ సీజన్ పూర్తయ్యీ రబీ పంట మొదలయ్యే లోపు కూరగాయలు ధరలు పెరగడం కామన్. కానీ.. కూరగాయలే కాదు.. నూనె ప్యాకెట్టు కూడా భగ్గుమంటుంటే.. సగటు వినియోగదారుడి గుండె గుభేల్మంటోంది.



## 108మరియు 102 వాహనాల ఆకస్మిక తనిఖీ

పర్వతగిరి (సెప్టెంబర్ 27 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో వున్నటువంటిఅత్యవసర అంబులెన్సు ను జిల్లా ఈ ఎం ఈ రాజ్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సు లో ఉన్నటు వంటి రికారడ్స్ మెడిసిన్స్ పరికరాలు అన్ని పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందిస్తూ విధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని కాల్ సెంటర్ నుండి కాల్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరే విధంగా సిద్ధంగా ఉండాలని మార్గ మధ్యలో పేషెంట్ వాళ్ళకి కాల్ చేసి వాళ్ళకి ధైర్యం చెప్తూ మేము వస్తున్నాము అంటున్న ధైర్యం చెప్తూ సంఘటన స్థలానికి వెళ్లాలని సిబ్బందికి సూచించారు.అలాగే గర్భిణీ స్త్రీలు 102 సేవలను వినియోగించుకోవాలని చిన్న పిల్లల వాక్సినేషన్ కొరకు అలాగగే ప్రసవనంతరం ఇంటికి తరలించడం కోసం 102 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది ఉపేందర్ రవీందర్ రమేష్ పాల్గొన్నారు.

## విషజ్వరంతో ఆదివాసీ విద్యార్థి మృతి



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం రాజన్నపేట గ్రామంలో విషజ్వరంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్నపేట గ్రామానికి చెందిన కోరం బాబు -శ్రీలత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు కోరం చరణ్ ములుగు మండలం ఇంచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. గత వారం రోజున నుంచి జ్వరం వస్తుందని హాస్టల్ వార్డెన్ కు తెలిపినా కూడా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. గత వారం రోజులుగా తమ కుమారునికి జ్వరం వస్తున్నా కూడా తమకు నిన్న మాత్రమే సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లడం జరిగిందని తెలిపారు.తమ కుమారుని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరడం జరిగింది.

## శ్రీ మల్లిఖార్జున స్వామి మెటల్ మర్చంట్స్‌ను ప్రారంభించిన సమ్మయ్య గౌడ్



కేసముద్రం,సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లిఖార్జున స్వామి మెటల్ మర్చంట్ షాపును శుక్రవారం గోపా డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఈ షాపులో లభిస్తాయని,అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమ్మయ్య గౌడ్ కోరారు.